https://epaper.thovvanews.in

TGTEL/25/A0977

తొవ్వ స్వాగతం

జనరల్ న్యూస్

శనివారం,06-12-2025

## మదనతుర్తి గ్రామంలో ప్రచార హొరు..

## బారాస పార్టీ ముమ్మర ప్రచారం



**తొవ్వ స్వాగతం ,, నెల్లికుదురు, డిసెంబర్ 06** సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని మదన తుర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యుల గెలుపు కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో బారాస సర్పంచ్ అభ్యర్థి వడ్లకొండ రాధా యాకమ్మ తనను సర్పంచ్ గా గెలిపించాలని కోరుతూ గ్రామంలో మాజీ సర్పంచ్ కొమ్ము అనిల్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు మంద అశోక్, తోపాటు నేతలతో కలిసి గడపగడపకు తిరుగుతూవిస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో గత ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దని ప్రజలను కోరారు అనంతరం ఆమెకు కేటాయించిన కత్తెర గుర్తును ఓటర్లకు చూపుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో వారి వెంట నేతలు గోపగాని శేఖర్ గౌడ్, విజయేందర్ రెడ్డి, మహిళా నేత ఎర్రం శెట్టి పద్మ చీనూరి ఉప్పలయ్య, తదితరులు ఉన్నారు

## డాక్టర్ బి.ఆర్అంబెడ్కర్

## విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన

### మండల అధ్యక్షులు రమేష్ , కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి యాకయ్య



**తొవ్వ స్వాగతం , :నరసింహులపేట. డిశంబర్. 06**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, నర్సింహులపేట గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పెదమాముల యాకయ్య తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి రోజున భారత రాజ్యాంగ పితామహుడు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, ఎండి మున్వర్ యాకయ్య. భాగ్యమ్మ, సతీష్, రవి ఎరనాగి వెంకన్న, కాస యాకయ్య, రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: డిసెంబర్ 6**

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. వేముల వీరేశం అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలకు ఆకర్షతులై కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంజి భార్గవి భాస్కర్ గెలుపులో భాగం అవుతామని పార్టీలో చేరి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో బుడ్డ సాయిలు,పెద్ద రాములు, యాదయ్య,అంజయ్య, నర్సింహా, రాములు, క్రిష్ణ, శ్రీను, పాండు, రమేష్,స్వామి, రాజు, వెంకటేష్, స్వామి మరియు బోలుగుల మహేష్, బోలుగుల పవన్ లు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ వెల్లంకి అధ్యర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పున్న రమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు


## అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

### మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి




**తొవ్వ స్వాగతం , డిసెంబర్ 07:, నెల్లికుదురు,** ప్రపంచ మేధావి,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరికి ఆదర్శం అన జిల్లా పట్టు పరిశ్రమ%ఉ% ఉద్యానవన శాఖ అధికారి,నెల్లికుదురు మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథి హాజరైన జినుగు మరియన్న,కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విద్య,సమాన హక్కులు,న్యాయం,సామాజిక పురోగతి అనే విలువలను భారత సమాజంలో బలంగా నాటిన మహానుభావుడని, అణగారిన వర్గాలకు వెలుగు చూపిన మహోన్నత నాయకుడని అన్నారు.రాజ్యాంగాన్ని రచించే సమయంలో ప్రతి పౌరుని హక్కులు,మానవ విలువలు, స్వేచ్ఛను రక్షించేలా చేసిన కృషి అమోఘమని, అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి యువకుడు అనుసరించాలని అన్నారు. విద్యార్థులు ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి స్ఫూర్తి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లడే మహేందర్,అధ్యపకేతర బృందం ప్రదీప్,గౌరీ శంకర్, లక్ష్మణ్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జేమ్స్,శ్రీకాంత్, వీరన్న,నితిన్,సౌమ్య,వైష్ణవి,మౌనిక,అక్షిత,నవ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.



### జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో.......

బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ అని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన ప్రజాసంఘాల నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే బడుగు బలహీన వర్గాలు సంక్షేమ ఫలాలను పొందుతున్నారన్నారు ఆయన ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాల ప్రజలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలతో పాటు వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

### శ్రీరామగిరి టిఆర్ఎస్ అభ్యర్థి మద్దెల రమేష్



**తొవ్వ స్వాగతం , డిసెంబర్ 06:నెల్లికుదురు,** శ్రీరామగిరి గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా నన్ను ఆదరించి అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మద్దెల రమేష్ అన్నారు. శనివారంగ్రామంలో పార్టీ నేతలు కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన స్థానిక నేతలతో కలిసి మాట్లాడుతూగ్రామంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అభివృద్ధి చేశామన్నారు. గ్రామంలో వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, , పల్లె దావకాన , అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు వంటి అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. అభివృద్ధిని చూసి సర్పంచుగా అవకాశం ఇస్తే గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు. మాయ మాటలు చెప్పే కాంగ్రెస్ నేతల మాటలు నమ్మవద్దని హితవు పలికారు. గ్రామంలోని యువత, తోపాటు సబ్బండ వర్గాల ప్రజలు ఒక్కసారి ఆలోచించి మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై వేసి సర్పంచుగా గెలిపించాలనీ కోరారు. కాగా బారాస అభ్యర్థిగా అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సీతామహాలక్ష్మి దంపతులతో పాటు గ్రామంలోని నేతలతో పాటు మండల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరుట్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**తొవ్వ స్వాగతం , డిసెంబర్ 07: ఇబ్రహీంపట్నం,** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఈ సందర్భంగా ప్రజాసంఘాలనాయకుడు కంబాల పల్లి భాస్కర్ మంచాల వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మా ట్లాడుతూభీంరావ్ రాంజీ అంబేద్కర్ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గా సు పరిచితుడు 1891ఏప్రిల్ 14-195 6 డిసెంబర్ 6ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్తరాజకీయ నేత సంఘ సంస్కర్తఇతను అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషిచేశాడు.అతను.స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖమంత్రి.రాజ్యాంగ శిల్పి ఇతను కొలంబియావిశ్వవిద్యాల యం.నుండి పి.హెచ్.డి.,లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి డాక్టరేట్ పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడు న్యాయసామాజిక ఆర్థిక శాస్త్రాలలోపరిశోధనలు చేశాడు మొదట్లో న్యా యవాదిగా అధ్యాపకుడిగా ఆర్థికవేత్తగా పనిచేశాడు తరువాత



భారతదేశ స్వాతంత్ర్యం పత్రికల ప్రచురణ దళితుల సామాజిక రాజకీయ హ క్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవ స్థాపన కోసం కృషిచేశాడు1956లో ఇతను బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మతమార్పిడి చేసుకున్నారు 1990లో భారత ప్రభుత్వం అ త్యున్నత పౌర పురస్కారం భారతర త్నను ఇతనికి మరణాంతరం ప్రక టించింది భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజునుఅం బేద్కర్ జయంతి గా జరుపుకుంటా రు 2012లో ది హిస్టరీ ఛానల్ రిల యన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యా గజైన్ నిర్వహించిన దిగ్రేటెస్ట్ ఇండి యన్ పోల్ లో అతను మొదటిస్థా నంలోఎంపికైయ్యాడుఅన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సుంకరి పండరినాథ్ గౌడ్ ఆనంగళ్ల యాదయ్య ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులుపల్లె రాములు గౌడ్ గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్వెదిరె రమణారెడ్డి అంతటి రాజు గౌడ్ మాధగోని జంగయ్యగౌడ్ కం బాలపల్లి బుగ్గరాములు చెరుకు నరసింహ గౌడ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ వెదిరె సికిందర్ రెడ్డి రావుల రాఘవ పాండాల శ్రీనివాస్ గౌడ్ నూకం మల్లే ష్ ముదిరాజ్ ఎండి ఇమ్రాన్ వస్పరి కుమార్ మార లక్ష్మణ్ బుట్టి కృష్ణ ముదిరాజ్ ఆనంగళ్ళ దేవరాజ్ ఎండి అశ్వత్ రైనా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆకారపు కృష్ణ ప్రజాగళం దామెర భూపాల్ డి.ఎస్.పి పార్టీ నా యకుడు కొండగారి శ్రావణ్ చిందం శ్రీశైలం అంతటి రాజుగౌడ్ సిహెచ్ న రసింహ,లైబ్రరీ యాదయ్య ప్రవీణ్ జోగు వినోద్ కుమార్ మంకు సురే ష్.కొండిగారి ప్రసాద్ రావుల చంద్రయ్య శివలింగం శివ. రంజిత్ తదితరులు పాల్గొన్నార

## సాయి ఈశ్వర చారి మృతి పై రాస్తారోకో

**యాదాద్రి జిల్లా:వలిగొండ: తొవ్వ ప్రతినిధి:డిసెంబర్ 6**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని బీసీ సంఘం ,ఎస్సీ సంఘం, మాలమహానాడు ,స్వర్ణకారుల సంఘాల ఆధ్వర్యంలో సాయి ఈశ్వరాచారి మృతి పై వలిగొండ లో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ సాయి ఈశ్వర్ చావుతో కాదు పోరాటంతోనే మన హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామచందర్ అంజలి మాట్లాడుతూ సబండ జాతిలలో ప్రభుత్వాలపై పోరాటం చేయాలని అన్నారు. స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి, వలిగొండ మండల మాజీ జడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, పల్సం రమేష్ మాట్లాడుతూ సాయి ఈశ్వర్ మృతి బాధాకరమని అతని కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రాజ్యాంగపరంగా మేమె ఎంతో మాకంతా రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బు స్వామి, దాసోజు విఠలాచారి, సిహెచ్ వెంకటరమణ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, సందెయ్య, షాబుద్దీన్, మునుకుంట్ల అశోక్, సత్యనారాయణ రావు, శ్రీనివాస చారి, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

https://epaper.thovvanews.in

తొవ్వ స్వాగతం

జిల్లా వార్తలు

శనివారం,,05-12-2025

## శ్రీరామగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

### మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్

### సర్పంచుగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రశాంత్ ను గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



**తొవ్వ స్వాగతం , డిసెంబర్ 07: నెల్లికుదురు,** మండలంలోని శ్రీరామగిరి గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని అలాంటి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచి అభ్యర్థి మాదరి ప్రశాంత్ ను గెలిపించి శ్రీరామగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని శ్రీరామగిరిలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మాదరి ప్రశాంత్ గెలుపు కోరుతూ గ్రామంలో మహిళలు యువకులు, శ్రేణుల ఆధ్వర్యంలో అభ్యర్థికి కేటాయించిన ఫుట్ బాల్ గుర్తును ఓటర్లకు చూపుతూ గడపగడప ప్రచారం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థితో కలిసి ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత ప్రభుత్వం చేయని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసి చూపిస్తామని, అబద్ధాపు ప్రచారాలను నమ్మవద్దని ఓటర్లను కోరారు. గ్రామంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థితోపాటు వార్డు సభ్యులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో స్థానిక నేతలు తదితరులున్నారు.

# పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

### ప్రతి జిల్లాకు ఒక పెరిక కుల ఆత్మగౌరవ భవనం.......వరంగల్, హనుమకొండ జిల్లాల పెరిక కుల సంఘం ఎన్నిక

**వరంగల్ అధ్యక్ష, కార్యదర్శులుగా అచ్చ వినోద్ కుమార్, చింతం యాదగిరి...వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా బొలుగొడ్డు శ్రీనివాస్**

### హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సాయిని నరేందర్, అంకతి సాంబయ్య....

### ముఖ్య సలహాదారుగా దిడ్డి నరేందర్

**తొవ్వ స్వాగతం , డిసెంబర్ 07:**



సకల సామాజిక రంగాల్లో పెరిక కులస్తులు అభివృద్ధి చెందడం కోసం తెలంగాణ పెరిక కుల రాష్ట్ర కమిటి కృషి చేస్తుందని, ప్రభుత్వ పెద్దల సహకారం తీసుకొని ప్రతి జిల్లాకు ఒక పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మించి అందులో విద్యార్థుల కోసం వసతి గృహాలను నిర్మించి పెరిక కుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్రం పెరిక వాడ ప్రతాపరుద్ర ఫంక్షన్ హాల్ లో దిడ్డి నరేందర్ అధ్యక్షతన జరిగిన వరంగల్, హనుమకొండ జిల్లాల పెరిక కమిటి ఎన్నిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐక్యత ద్వారనే ఏదైనా సాధించవచ్చని, రాష్ట్ర కమిటి చొరవతో పెరిక కుల ప్రజలను విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. రాజకీయ రంగంలో బి.సి వాటా కోసం జరిగే పోరాటంలో పెరిక కులస్తులను ముందుంచుతామని రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ అన్నారు.

## పెరిక కుల వరంగల్ జిల్లా కమిటి



వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం ముఖ్య సలహాదారుగా దిడ్డి నరేందర్, అధ్యక్షుడుగా అచ్చ వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చింతం యాదగిరి, గౌరవ అధ్యక్షులుగా బొలుగొడ్డు శ్రీనివాస్, కోశాధికారిగా బేరె శంకర్, ఉపాధ్యక్షులుగా బేరి శరత్, బిళ్ళ కిషోర్, అక్కల రమేష్, ప్రచార కార్యదర్శిగా పోతరాజు రాజేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా నంద్రె అమర్, సంయుక్త కార్యదర్శిగా బొలుగొడ్డు ప్రభాకర్, న్యాయ సలహాదారుగా బరుపటి రవిరాజు, మీడియా ప్రతినిధిగా ముద్దసాని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సుంచు జగదీష్, కానుగంటి రాజు, బేర కిషన్, బిల్లా రమేష్, గౌరవ సలహాదారుగా సుంచు కట్టమల్లులను ఎన్నుకున్నారు.

## పెరిక కుల హనుమకొండ జిల్లా కమిటి

హనుమకొండ జిల్లా పెరిక సంఘం అధ్యక్షులుగా న్యాయవాది, సామాజిక ఉద్యమకారులు సాయిని నరేందర్, ప్రధాన కార్యదర్శిగా గూడూరు మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులుగా బోల్ల వీరప్రతాప్, ఉపాధ్యక్షులుగా వనపర్తి రాజన్న, కెత్తె రవి, కార్యనిర్వాహక కార్యదర్శిగా అచ్చ పరమేశ్వర్, కోశాధికారిగా పూజారి జితేందర్, ప్రచార కార్యదర్శిగా ఆడిటర్ పూజారి సత్యనారాయణ, కార్యదర్శులుగా సంగని సాంబయ్య, ఆక జగదీష్, ప్రచార కార్యదర్శిగా అప్పని వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు.

కొత్తగా ఎన్నికైన రెండు జిల్లాల కమిటీ నాయకులకు ప్రొఫెసర్ వడ్డే రవీందర్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు చింతం లక్ష్మీనారాయణ, డాక్టర్ సంగని మల్లేశ్వర్, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి ముత్తయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కర్సు ప్రభాకర్ వర్మ, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు ధనేకుల కృష్ణ, ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి రంగారావు, కర్రె సురేందర్, అసోసియేట్ అధ్యక్షులు సంగని హరికిషన్, కోట మల్లికార్జున్, ఆర్థిక కార్యదర్శి బోడకుంటి సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బుయ్యాని శివకుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పని సతీష్, ములుగు జిల్లా అధ్యక్షులు పల్నాటి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకు చిడెం మోహన్ రావు, దిడ్డి మోహన్ రావు, గంప నాగరాజు, నట్టే మోహన్ రావు, కానుగంటి శ్రీనివాస్, అప్పని మాధవరావు, చింతం రమేష్, మీశెట్టి రాజేశ్వర్ రావు తదితరులు అభినందనలు తెలిపారు.

## బహుజన బిడ్డ, త్యాగ మూర్తి, ఈశ్వరా చారికీ ఘనమైన నివాళి

**తొవ్వ స్వాగతం , డిసెంబర్ 07:**



హనుమకొండ పెరికకుల సంఘం జిల్లా అధ్యక్షులు సాయిని నరేంద్ర ఆధ్వర్యంలో బిసి రిజర్వేషన్ సాధన కోసం తన ప్రాణ త్యాగం చేసిన సాయి ఈశ్వరా చారికి హన్మకొండ అమరవీరుల స్తూపం దగ్గర చిత్రపటానికి పూలతో నివాళి అర్పించడం జరిగింది. పెప్సీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్, రాష్ట్ర పెరిక కుల సంఘ ముఖ్య సలహాదారులు చింతం లక్ష్మీనారాయణ, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఆక,రాధాకృష్ణ, పెప్సీ జిల్లా కోశాధికారి శ్రీరాం వీరయ్య, పెప్సీ ప్రధాన కార్యదర్శి అప్పని సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకపోవడమే ఆయనకు నిజమైన నివాళి.

### -సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.

**బయ్యారం, తొవ్వ స్వాగతం , డిసెంబర్ 07:**



బయ్యారం మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బయ్యారం మెయిన్ రోడ్డు వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం బయ్యారం సింగిల్ విండో



చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడని ఆయన చేసిన ఎనలేని కృషి వలన నేడు సమాజంలో అంటరానితనం అసమానతలు లేకుండా అన్నీ వర్గాల ప్రజలు కలిసి జీవిస్తున్నారంటే దానికి ముఖ్య కారణం అంబేద్కర్ చేసిన పోరాట పాలితమేనని ఆయన కొనియాడారు.సమాజంలో మనుషులకు మధ్య అవమానాలు,అసమాతలు లేకుండా స్త్రీ పురుష బేధాలు లేకుండా మనుషులందరూ ఒక్కటేనని ఒకటిగా జీవించాలని కలలు కన్న స్వప్నికుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి అంబేద్కర్ కు మనం ఇచ్చే నిజమైన నివాళి అంటే ఆయన కలలు కన్నా ఆశయాలను ముందుకు తీసుకపోవడమే మనమిచ్చే ఘనమైన నివాళులలని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్ట ర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,నంబూరి మధు,చెరుకుపల్లి నరేందర్,సారిక శ్రీను,వీరబోయిన సంపత్,కత్తి రమేష్, వల్లలా వెంకన్న,తగిరే నిర్మల, చెరుకుపల్లి నర్సయ్య,బరిగల ఉపేందర్, కొత్త వీనయ్ బాబు,వీరబోయిన సంపత్, ,తమ్మిశెట్టి వెంకటపతి,పగడాల శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## నల్లగుట్ట తండలో స్వతంత్ర అభ్యర్థి 'సుశీల రమేష్' సాయంత్రం వేళ ప్రచార హోరు.

### పెద్ద ఎత్తున మహిళలతో ప్రచారం..

### ప్రచారానికి భారీ స్పందన.



**తొవ్వ స్వాగతం , డిసెంబర్ 07:,నెల్లికుదురు,**మండలంలోని నల్లగుట్ట తండలో స్వతంత్ర అభ్యర్థి బానోత్ సుశీల రమేష్ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఓటర్ల ను ప్రసన్నం చేసేందుకు సాయంత్రం వేళ మహిళలతో కలిసి విస్తృత ప్రచారాన్ని కొనసాగించారు.తనను భారీ మెజార్టీతో గెలిపించేందుకు లేడీస్ పర్స్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు తండా తండాలో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బానోత్ రమేష్,రామ్ దాన్,సురేష్, ఉష,సరోజ,గోపీచంద్,శ్రీను,గుగులోత్ పీనా,బూరి,రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకి బిజెపి పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇడెం రాధా శ్రీనివాస్

**యాదాద్రి జిల్లా:రామన్నపేటబీ తొవ్వ త్రొవ్వ స్వాగతం , డిసెంబర్ 06**

ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి అని వెల్లంకి గ్రామ బిజెపి పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇడెం రాధా శ్రీనివాస్ కోరారు.గ్రామాన్ని మాజీ సర్పంచ్ వెల్లంకి అభివృద్ధి ప్రదాత ఎడ్ల మహేందర్ రెడ్డి గారి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తానని అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండి తనదైన శైలిలో అందరినీ కలుపుకొని పోయి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. మీరందరూ నన్ను ఆదరించి వెల్లంకి సర్పంచ్ గా అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

TGTEL/25/A0977
తొవ్వ స్వాగతం
శనివారం,05-12-2025
జిల్లా వార్తలు

# డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్

## - సమన్వయంతో ఏర్పాట్లు చేసుకోవాలి
## - ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష




**యాదాద్రి జిల్లా:రామన్నపేట, తొవ్వ స్వాగతం , డిసెంబర్ 07:**
ఈ నెల 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష సమక్షంలో సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి దంతూరి సత్తయ్య తో కలిసి సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వేంకటేశ్వర్లు, రామన్నపేట, వలిగొండ, ఎస్ఐ లు డి.నాగరాజు, యుగేందర్ గౌడ్, పోలీస్ సిబ్బంది, తదితరులు

# బయ్యారంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.



**బయ్యారం,తొవ్వ,తొవ్వ స్వాగతం , డిసెంబర్ 07:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం మండలంలోని ఎస్సి కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి,రక్షణ,నివాసం భావ ప్రకటనకు సమ న్యాయంతో రాజ్యాంగంలో పొందుపరిచిన భారత రాజ్యాంగ పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు,ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని ఈ సందర్భంగా నరేందర్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి నర్సయ్య,బరిగెలా ఉపేందర్,అలెక్జెండర్,ప్రశాంత్, రాజశేఖర్,కృష్ణ,ఎల్లయ్య, సిద్దు తదితరులు పాల్గొన్నారు

## నేత్రశస్త్ర చికిత్స కు రూ. వెయ్యి వసూలు ..!!

### అందులో డాక్టర్ కు రూ.500లు ...

తొవ్వ, డోర్నకల్ ప్రతినిధి:
వైద్య ఆరోగ్య శాఖ ద్వారా కంటి శుక్లాలు జబ్బు కలిగిన వారికి ప్రభుత్వం జిల్లా కేంద్రంలో ఉచిత కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తుంది. అనారోగ్యానికి గురై వృద్ధాప్యంలో ఉన్న రోగుల అమాయకత్వం ఆసరా చేసుకుని గ్రామాల్లోని ఆశ కార్యకర్తలు రూ. వెయ్యి వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో ఇటీవల ఎనిమిది మందికి శస్త్ర చికిత్స జరుగగా వారి వద్ద నుండి స్థానిక ఆశ కార్యకర్త రూ. వెయ్యి చొప్పున వసూలు చేస్తూ... ఇందులో 500డాక్టర్ కు ఇవ్వాలని బాధితుల వద్ద నుండి తీసుకున్నట్లు తెలిసింది. వైద్య ఆరోగ్య శాఖ లో అవినీతి కి పాల్పడి పెదలను జలగలుగా పీల్చే వారి పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# గోపా తండా సర్పంచ్ ఏకగ్రీవం



**తొవ్వ, నర్సింహులపేట, డిశంబర్. 06**
మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం గోపా తండా గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ గా అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజ్మీర రాజేందర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శనివారం మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఉత్కంఠాలురేపిన 2025 స్థానిక ఎన్నికలలో నా యొక్క పేదరికాన్ని అర్థం చేసుకొని నన్ను నమ్మి గొప తండ గ్రామ పంచాయితీ సభాపతిగా ఎన్నుకున్న గోప తండ గ్రామ ప్రజలకు పాదాభివందనలు నాపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటూ ఈ ఐదు సంవత్సరాల పదవి కాలం మీ సలహా సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.గోపతండ గ్రామ ప్రజలకు మరియు యువతకు మాజీ ప్రజాప్రతినిధులకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

# సేవే నా రాజకీయానికి పునాది

### నన్ను ఆశీర్వదిస్తే అభివృద్ధిని కాగితాల మీద కాదు
### ప్రతి ఇంటి ముందు కనిపించేలా చేసి చూపుతా

### నీర్నెముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి



యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :డిసెంబర్ 6
గ్రామం సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని నీర్నెముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆశలు, అవసరాలు తీర్చేందుకు పగలు రేయి తేడా లేకుండా కష్టపడతానని అన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం, ప్రతి కుటుంబం అభి వృద్ధే అసలు ధ్యేయమనీ కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీర్నెముల గ్రామం ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరిస్తా అని,ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపడతా అని తెలిపారు. యువత, మహిళలకు ప్రత్యేక ప్రణాళికలు ఉపాధినైపుణ్య శిక్షణలు అందచేయనున్న గోపాల్ రెడ్డి యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వయం సహాయక బృందాల బలోపేతం, వృద్ధులు, రైతులకు సకాలంలో ప్రభుత్వం పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తారని, నమ్మకం సేవే నా రాజకీయానికి పునాది అని కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. తనను ఆశీర్వదిస్తే, అభివృద్ధిని కాగితాల మీదకాదు... ప్రతి ఇంటి ముందు కనిపించేలా చేసి చూపుతా అని కందిమల్ల గోపాల్ రెడ్డి ప్రజల్ని కోరారు.

## పుట్ బాల్ గుర్తుకు ఓటేద్దాం.

## బానోత్ స్వామిని గెలిపిద్దాం.

### -నారాయణపురం సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పడుతా....



**బయ్యారం,తొవ్వ స్వాగతం , డిసెంబర్ 07::**
బయ్యారం మండల పరిధిలో గల నారాయణపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బానోత్ స్వామి పోటీ నిలిచారు. గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ, వ్యవసాయంలో రైతులకు సూచనలు చేస్తూ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నేను రైతులకు అండగా నిలుస్తూ నారాయణపురం గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని నా జీవితం నా గ్రామానికి అంకితం అని గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చిన గ్రామాభివృద్ధి కావలసిన నిధులు అధికార పార్టీ ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా త్వరితగతన తెచ్చుకొని గ్రామ అభివృద్ధిలో ముందుకు వెళ్తానని స్వామి అన్నారు.నారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో నా యొక్క గుర్తు అయిన పుట్ బాల్ పై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని బానోత్ స్వామి ఓటర్లను కోరారు.ఓటర్లు అభ్యర్థిని గమనించి న్యాయం చేసే వ్యక్తుల్ని గెలిపించాలని,నిత్యం ప్రజల ముందు ఉంటూ ప్రజల సమస్యలు తీర్చుకుంటూ ముందుకు వెళ్లే వ్యక్తిని గెలిపించాలని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధిలో ముందు ఉంటానని నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలనన్నారు.

## పట్ల వెంకన్న కుటుంబానికి కొండా సురేష్,నర్రా అశోక్ ల పరామర్శ

### అనంతరం కొండా సురేష్ 50 కేజీల బియ్యం

### అశోక్ 25 కేజీల బియ్యం అందజేత



**కేసముద్రం,డిసెంబర్ 6,తొవ్వ స్వాగతం , డిసెంబర్ 07:**
కేసముద్రం మున్సిపాలిటీ దన్నసరి గ్రామానికి చెందిన పట్ల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు దన్నసరి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్ అనంతరం వారి కుటుంబానికి సురేష్ 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది.అదేవిధంగా సీనియర్ నాయకులు నర్రా అశోక్ 25 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్ల యాదగిరి,నర్రా కుటుంబరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల సుమన్,జంపాల యాకాంబరం,లింగాల ప్రవీణ్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొండేటి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అసమానతలను తొలగించడమే మనం అంబేద్కర్ ఇచ్చే నిజమైన నివాళులు.

### తహసిల్దార్ రమేష్ బాబు



తొవ్వ, నర్సింహులపేట, డిశంబర్. 06
అంబేద్కర్ అందించిన సామాజిక న్యాయ ఎజెండా కొనసాగించడమే ఆ మహనీయుడికి అందించే నిజమైన నివాళి అవుతుందని కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల యాకూబ్ అన్నారు నర్సింహులపేట మండలం జయపురం గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం అంబేద్కర్ యువజన సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్ ) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా తహసిల్దార్ రమేష్ బాబు పాల్గొన్నారు. ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక అసమానతలను తొలగించడమే మనం అంబేద్కర్ కు ఇచ్చే నివాళులని కొనియాడారు. సభ అనంతరం విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోపంచాయతీ సెక్రెటరీ వినోద్ కుమార్, భాస్కర్, జిపిఓ బిక్షపతి, మాజీ సర్పంచ్ మందుల యాకన్న వివిధ పార్టీల నాయకులు గోపాల్ రెడ్డి అశోక్ రెడ్డి, కె వి పి ఎస్ నాయకులు మందుల యాకూబ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామ్మూర్తి, సమర, పరశురాములు, నాగరాజు , కోల యాకయ్య, జాఫర్, రావుల శీను, చుక్క వెంకన్న, మందుల ఉప్పలయ్య, గండి శారద ఉపాధ్యాయులు సతీష్, కాయిత వీరయ్య, మందుల వెంకన్న , దారం వెంకట మల్లు తదితరులు పాల్గొన్నారు.




గ్రామాల్లో
పంచాయతీ
సందడి




Published and printed by; MUKESH VEERANTI.TGTEL/ 25/A0977.Cell no ;9398236146.7075529993. gmail.Thovvanews@gmail.com
Head office:THOVVA NEWS. #5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI.
FIRZADHIGUDA,MEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146